RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

గురువారం 18 సెప్టెంబర్ 2025

quicktodaynews.com



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
## చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**నార్కట్పల్లి సెప్టెంబర్ 17 (క్విక్ టుడే న్యూస్ ):**

నార్కట్పల్లి పట్టణంలో 12వ వార్డులో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను, మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మాజీ జడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ గౌడ్, మాజీ సర్పంచ్ బింగి కొండయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, వేముల సత్తయ్య గౌడ్, బండ అమృతా రెడ్డి, బండ సాగర్ రెడ్డి, బండ అంజిరెడ్డి, జాల సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, బోడ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ
## జన్మదినం సందర్భంగా బిజెపి నాయకుల అన్నదానం



**నార్కట్పల్లి సెప్టెంబర్ 17 (క్విక్ టుడే న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా నార్కట్పల్లిలోని మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వంద మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది కావున ఈరోజు జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు అందుకే బాటసారిలకు, బిక్షాటన చేయు 100 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఇది ఎంతో పుణ్యదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, మల్లెబోయిన అద్వానీ, బేక్కంటి గణేష్, మల్లెబోయిన రామలింగం, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం ప్రభుత్వ
## కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు





**నార్కట్పల్లి సెప్టెంబర్ 17(క్విక్ టుడేన్యూస్ ):**

నార్కట్పల్లి మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేసి, జాతీయ గీతాలాపన చేశారు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో కే ఉమేష్, స్థానిక నార్కట్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ శుభానుద్దీన్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కెట్పల్లి మాజీ జడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాల్ గౌడ్, వేముల నరసింహ, ఖమ్మంపాటి రాములు గౌడ్, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, వేముల సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



**తొర్రూరు సెప్టెంబర్ 17(క్విక్ టుడే న్యూస్)**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సుగుణాకర్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని, ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఉద్యమం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమం అని తెలిపారు. ఎందరో పోరాట వీరుల త్యాగ ఫలితంగా తెలంగాణకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేలా పేదలకు వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# గొర్రెలు మేకల గ్రామ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

### గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.
### కంఠాయపాలెం గ్రామంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం.



**తొర్రూరు సెప్టెంబర్ 17(క్విక్ టుడే న్యూస్)**

గొర్రెలు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించక దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికలు జరపకుండా గత ప్రభుత్వం సహకార సొసైటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సొసైటీల ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో సహకార సొసైటీలు నిర్వీర్యం కాకుండా పరిరక్షించాలని అన్నారు.గొర్రెలు మేకల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోయేసరికి వెటర్నరీ హాస్పటల్లలో వైద్యులతో మాట్లాడే వారు లేక గొర్ల కాపర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.గతంలో వెటర్నరీ హాస్పిటల్లలో గొర్లు మేకలకు అన్ని రకాల మందులు అందజేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఏ ఒక్క వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉండడం లేదన్నారు.గొర్ల కాపర్లు మేకలకు వ్యాక్సిన్లు మందులు కొనలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెటర్నరీ హాస్పిటల్ ద్వారా గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల మందులు సరఫరా చేయాలని... తక్షణమే గొర్లు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య,సంగం జిల్లా కమిటీ సభ్యులు కొండ రాము,సంఘం నాయకులు ఎర్రం రాజు,కొండ ఐలయ్య, బోర స్వామి,కొండ వెంకట మల్లు, బోర లింగన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు సెప్టెంబర్ 17(క్విక్ టుడే న్యూస్)**

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా నూతన కమిటీ,రాష్ట్ర నాయకులు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. వార్తల సేకరణలో,వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు.గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు

జర్నలిస్టులకు పింఛన్లు,వారి పిల్లలకు పాఠశాల ఫీజులల్లో రాయితీ, వివిధ కారణాలతో మృతి చెందిన ప్రతి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు.త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జీతభత్యాలు లేని జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేస్తున్నారని, కొంతమంది జర్నలిస్టులపై దాడులు చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్,జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తేజావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కోశాధికారి బాలు నాయక్, జాటోత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం



**తొర్రూరు సెప్టెంబర్ 17(క్విక్ టుడే న్యూస్)**


దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని మహబూబాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిందు మాధురి అన్నారు. మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ప్రధాని మోడీ జన్మదినాన్ని, సమరయోధుల జన్మదినాలను పురస్కరించుకొని బుధవారం తొర్రూరు తో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దాంతోపాటు జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో వికాస్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా సమన్వయకర్త బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ బిందు మాధురి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని తెలిపారు. క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అనే నినాదం అందిపుచ్చుకొని పరిసరాల పరిశుభ్రత కు పాటుపడాలని కోరారు. వీరన్న నాయక్ మాట్లాడుతూ... దేశంలో 35 శాతం యువత ఉన్నారని, యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిధార్ధ విద్యాలయంలో విమోచన
# దినోత్సవం యువతలో ఉత్సాహం, చైతన్యం”

### భవిష్యత్ తెలంగాణకు సారథులు నేటి విద్యార్థులే”
### తెలంగాణ విమోచన దినం యువతలో జ్యోతి వెలిగించిన స్వేచ్ఛా స్ఫూర్తి.“స్వేచ్ఛ త్యాగాలతో సాధించిందే దాన్ని కాపాడే బాధ్యత మనదే” అని ప్రేరణాత్మక సందేశం.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన విమోచన దినోత్సవం.యువతే తెలంగాణ భవిష్యత్తు సారథులు ఉపాధ్యాయుల ఆకాంక్ష.

**పాలకుర్తి సెప్టెంబర్ 17(క్విక్ టుడే న్యూస్ ):**

పాలకుర్తి సిధార్థ విద్యా నిలయం లో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.తెలంగాణ విమోచన దినం ఒక వేడుక మాత్రమే కాదు %-% అది మన గతానికి గౌరవం, వర్తమానానికి బాధ్యత, భవిష్యత్తుకు ప్రేరణ. ఈ రోజు మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన సందేశం ఏమిటంటే స్వేచ్ఛ అప్పగించబడిన బహుమతి కాదు అది త్యాగాలతో, పోరాటాలతో సాధించిన వరము. సిధార్థ విద్యాలయంలో జరిగిన వేడుక యువతకు స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చింది. ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ ఉద్బోధనలో ఒక లోతైన ఆవేశం ఉంది %-% లి“స్వేచ్ఛను కాపాడటానికి ప్రతి ఒక్కరిలో చైతన్యం, బాధ్యత ఉండాలి.” అని ఈ మాటలు విద్యార్థులకే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరికీ వర్తించేవి. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు



కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని అన్నారు.యువతే భవిష్యత్తు శక్తి రేపటి తెలంగాణను నిర్మించేది నేటి విద్యార్థులే. విమోచన దినం వారిని త్యాగం, ధైర్యం, బాధ్యతల వైపు మలుస్తోంది. యువతలో ఆత్మవిశ్వాసం పెంచి, “నేనే నా రాష్ట్రానికి మార్పు తేవగలన” అనే నమ్మకం కలిగించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యం. చిన్నచిన్న చర్యలు, పెద్ద మార్పులు విమోచన దినం అందించే ప్రేరణ కేవలం పెద్ద పోరాటాల్లో కాదుబీ చిన్న విషయాల్లోనూ ఉజ్వలింపచేస్తుంది.- నిజాయితీతో చదవడం.సమాజానికి తోడ్పడే స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వాతావరణం, పర్యావరణాన్ని రక్షించడం ,బలహీన వర్గాల కోసం నిలబడి సహాయం చేయడం .ఈ చిన్న పనులే భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారితీస్తాయి. తెలంగాణ ఆత్మను ముందుకు తీసుకెళ్లే వాగ్దానం విమోచన దినం ఒకటి చెబుతోంది మనం నిలబడ్డాం కాబట్టి తెలంగాణ విముక్తి సాధ్యమైంది. నేడు మనం నిలబడితేనే తెలంగాణ భవిష్యత్తు ప్రగతి సాధ్యం అవుతుంది.ఈ స్ఫూర్తిని అనుసరించిన ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఈ రాష్ట్రం కోసం వెలుగుదారులు వేసే యోధుడవుతాడు. విమోచన దినం ఒక జ్ఞాపకం కాదు %-% అది ఒక దీపం. ఆ దీపాన్ని ముందుకు మోసుకెళ్లేది నేటి యువతే. మీరు ముందుకి అడుగేస్తే, తెలంగాణ గమ్యం గర్వించదగిన భవిష్యత్తు అవుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దామోదర్, దేవేందర్, గూడ మహేష్, రాధిక, హరిత, సరిత,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు